ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు

◆ ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి, డిసెంబరు 14 ప్రభాతవార్త: ఆదివారం వనపర్తి జిల్లాలో రెండవ విడత పోలింగ్ జరిగిన వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు,అమరచింత, మదనపూర్ మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సాధారణ ఎన్నికల పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్‌తో కలిసి పర్యవేక్షించారు.జిల్లా కలెక్టర్ కంట్రోల్ రూమ్ నుండి మాత్రమే కాకుండా వనపర్తి మండలం,నాచహల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, పెద్దగూడెం గ్రామ పంచాయతీపోలింగ్ కేంద్రాలను సందర్శించిపోలింగ్ జరుగుచున్న ప్రక్రియను పరిశీలించారు.ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ భద్రతలు కట్టుదిట్టం చేశారు. నాచహల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడిన కలెక్టర్ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలియజేశారు.మధ్యాహ్నం 1.00 గంటవరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతిభద్రతలు అమలు చేసినట్టు తెలిపారు.రెండోవిడతలో పోలింగ్ జరిగిన వనపర్తి, కొత్తకోట,మదనాపూర్, ఆత్మకూరు,అమరచింత మండలాల్లో మొత్తం కలిపి 1,03,406 ఓట్లు పోల్ కాగా, 87.0 ఓటింగ్ శాతం నమోదయింది. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు : నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేశ్వర్‌రెడ్డి దంపతులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 14 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండో విడత పంచా యతీ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు.ఆదివారం ఉదయం 7 గంటలకే పోలింగ్ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు ప్రశాంతంగా కొనసాగిందన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా సాగినట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లా లోని బిజినపల్లి, నాగర్‌కర్నూల్, తిమ్మాజిపేట, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీతసమయం అయిన మధ్యాహ్నం 1గంటకు పోలింగ్ ముగిసినప్పటికీ, అప్పటికే లైన్లో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందుకోసం గేట్లు మూసి,క్యూలైన్‌లో ఉన్న ప్రతి ఓటరు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగించామని వివరించారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగాముగిసేలా జిల్లా యంత్రాంగం ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు, అపోహలు తలెత్తకుండా పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి తగిన భద్రతాచర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో ఓటు వేయడానికి వచ్చి రోడ్డుమీద ఎండలో నిలబడి ఉన్న ముసలవ్వకి జిల్లా ఎస్పీ గారు పలకరించి గన్మెన్ తోటి మంచినీళ్ల బాటిల్ తెప్పించి అందించారు. రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నాగర్‌కర్నూల్ మండలం తుడుకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేశ్వర్‌రెడ్డి దంపతులు, తిమ్మాజిపేట మండలంలోని నేరెళ్ళపల్లి గ్రామంలో మాజీఎమ్మెల్యేమర్రిజనార్దన్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి తనఓటు హక్కు వినియోగించుకున్నారు.

జిల్లాలో రెండో విడత పోలింగ్ శాతం 84.33

నారాయణ పేట,డిసెంబరు14 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మొత్తం ఓట్లు 1,50,318పోలైన ఓట్లు 1,26,769నారాయణపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతపోలింగ్ 84.33శాతం నమోదైంది. రెండో విడతలో దామరగిద్ద,నారాయణపేట, ధన్వాడ, మరికల్ మండలాలపరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆదివారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,50,318 మంది ఓటర్లు ఉండగా, 1,26,769 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 72.34 శాతం పోలింగ్ నమోదవగా, పోలింగ్ పూర్తయ్యాక మొత్తం 84.33 శాతంగా నమోదైంది. మొదటి విడత పోలింగ్ 84.58 శాతంగా నమోదు కాగా, ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్ 84.33 శాతంగా నమోదై, తొలి విడతతో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. రెండో విడత పోలింగ్‌లో నాలుగు మండలాల్లో మొత్తం 76,642 మందిమహిళా ఓటర్లకు గాను64,065 మంది తమఓటు హక్కును వినియోగించుకోగా, 73,674 మంది పురుష ఓటర్లకు గాను 62,703 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగు మండలాల్లో అత్యధికంగా దామరగిద్ద మండలంలో 85.12 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ధన్వాడ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదైంది.

మండలాల వారీగా పోలింగ్ వివరాలు: దామరగిద్ద మండలం మొత్తం ఓటర్లు: 39,812 పోలైన ఓట్లు: 33,925 పోలింగ్ శాతం: 85.12 ధన్వాడ మండలం మొత్తం ఓటర్లు: 30,019 పోలైన ఓట్లు: 24,659 పోలింగ్ శాతం: 82.14 మరికల్ మండలం మొత్తం ఓటర్లు: 33,444 పోలైన ఓట్లు: 28,381 పోలింగ్ శాతం: 84.86 నారాయణపేట మండలం మొత్తం ఓటర్లు: 47,043 పోలైన ఓట్లు: 39,804 నాలుగు మండలాలు కలిపి మొత్తం 84.33 శాతం పోలింగ్ నమోదైంది.

ఆవంచలో సత్తా చాటిన బిఆర్ఎస్

◆ 1181 ఓట్లతో జయకేతనం

◆ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన అభ్యర్థి చంద్రకళ మోహన్‌రెడ్డి

◆ మరోసారి లక్ష్మారెడ్డి వైపే నిలిచిన ఆవంచ సొంత గడ్డ

నాగర్‌కర్నూల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త: స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికలు రసవత్తరంగా కొనసాగాయి. ప్రధానంగా బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ మద్దె పోటీస్పష్టంగా కనిపించింది.మాజీ మంత్రిబి.ఆర్.ఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి లక్ష్మారెడ్డి సొంత గ్రామం ఆవంచాలో బిఆర్ఎస్ జయకేతనంఎగురవేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కె వెన్ను దన్నుగా నిలిచారు సొంత గడ్డ గ్రామస్తులు. లక్ష్మారెడ్డి వెంటే తమంత ఉంటామంటూ మరోసారి ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ చంద్రకళ మోహన్ రెడ్డిని సర్పంచి అభ్యర్థిగా గెలిపించారు. చంద్రకళ 1151 ఓట్లు సాధించగా సమీప అభ్యర్థి అజయ్ 687 ఓట్లు పొందారు. 464 ఓట్ల భారీ మెజార్టీతో చంద్రకళ గెలిచి మరోసారి బి ఆర్ ఎస్ వెంటే తామంతా ఉంటామని సత్తా చాటారు. ఇలా ఉండగా సమీప అభ్యర్థి అజయ్ 687 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. అజయ్ ప్రస్తుతం తాజా మాజీ సర్పంచిగా కొనసాగడమే కాకుండా బీఆర్ఎస్ పార్టీ నుంచే గతంలో గెలుపొందడం గమనార్హం. అయితే మొదటి, రెండో స్థానంలో నిలిచింది ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులే కావడం మరొక విశేషంగా చెప్పవచ్చు.

ఎమ్మెల్యేకు షాక్ ఇచ్చిన సొంతూరు ఓటర్లు!

దమగ్నాపూర్ సర్పంచ్‌గా గెలుపొందిన పావని

చిన్నచింతకుంట, డిసెంబరు 14 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి సొంత ఊరు ఓటర్లు షాకిచ్చారు. ఆదివారం రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో దమగ్నపూర్ గ్రామ ఓటర్లు బిఆర్ఎస్‌కు పట్టం కట్టారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పావని సమీప కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి భారతి పై 124 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో జిల్లాలో మరో ఎమ్మెల్యేకు సొంతూరు ఓటర్లు షాక్ ఇచ్చారు.

ఎంపీ నిధులతో అభివృద్ధికి కృషి చేస్తాం

ఎంపీ డీకే అరుణ

మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

నారాయణపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త: ఊట్కూర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఏం. రేణుక భరత్‌కు మద్దతుగా బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గెలుపొందినట్లయితే ఎంపీ నిధులతో పాటు తన ప్రత్యేక కృషితో ఊట్కూర్ గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఁ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అవసరమైతే తన సొంత నిధులతో కూడా గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన బీజేపీ లక్ష్యమని, సర్పంచ్ ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు.ఎంపీ ప్రత్యేక కృషితోఅధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రణాళికబద్ధంగా కల్పిస్తామని, గెలిపిస్తే అభివృద్ధి ద్వారా ప్రజల రుణం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. స్వచ్ఛమైన తాగునీరు, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్, రతంగ్‌పాండురెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్14,ప్రభాతవార్త: పజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగరానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్థిక భారంగామారకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం -మిగతా3లో..

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



రెండవ విడత పోలింగ్ ప్రశాంతం

పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

● మహబూబ్‌నగర్‌లో 86.62 శాతం పోలింగ్

● పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ విజయేంద్ర బోయి , సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్14, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింత కుంట, కౌకుంట్ల, దేవరకద్ర, హన్వాడ, మిడ్జిల్, కోయిల్‌కొండ మండలాల్లో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారంమధ్యాహ్నం గంటకు ప్రశాంతంగా ముగిసింది. 86.62 పోలింగ్ శాతం నమోదైంది. పోలింగ్ ప్రారంభమైన ఉదయం7గంటల నుండే ఎన్నికలు జరుగుతు కోయిలకొండ మండలంలోరాంపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పారుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల, కోయిలకొండ మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. హన్వాడ మండలం లో లింగన్నపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వేపూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హన్వాడ మండలంకేంద్రంలోమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మహిళా సంఘం భవనం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మిడ్జిల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మున్ననూర్ గ్రామంలో మండల పరిషత్‌ప్రాథమిక పాఠశాల,రాణిపేట గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. ఎన్నికల విధులలో ఉన్న అధికారులకు పోలింగ్ సజావుగా సాగేందుకు సూచనలు చేశారు.అదే విధంగా కోయిల్‌కొండ మండలంలో రాంపూర్, పారుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, హన్వాడ మండలం కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించి పోలింగ్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి పరిశీలించారు.

ప్రశాంతంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

ఓట్లు వేసేందుకు లైన్‌లో ఉన్న ఓటర్లు

గద్వాల టౌన్ డిసెంబర్14, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతుందో లేదో తెలుసుకుని, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయని అధికారులు తెలిపారు. అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాలజిల్లాలో ప్రశాంతంగా నిర్వహించారు. మల్దకల్,రాజోలి, వడ్డేపల్లి, ఐజ మండలాల్లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మల్దకల్ మండల కేంద్రంతోపాటు పెద్దపల్లి, అమరవాయి గ్రామ పంచాయతీలలో,ఐజ మండలం బింగి దొడ్డి, వడ్డేపల్లి మండలం బుడమర్సు గ్రామాల్లో, రాజోలి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఓటర్లు సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకూడదని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటువేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్ లు ఇచ్చిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లో వేసేంత వరకు ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని మొత్తం ఓటర్ల సంఖ్య తెలుసుకునీ పలువురు ఓటర్లతో మాట్లాడారు. గ్రామ పంచాయితీలలోని వార్డుల వారీగా ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వెలుపల అతికించిన పోటీ చేస్తున్న అభ్యర్థులు,వారి గుర్తులవివరాలను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అమరవాయి గ్రామ పంచాయతీలో ఓటేసేందుకు వచ్చిన 92ఏళ్లవృద్ధుడు ధర్మారెడ్డిని పలకరించి ప్రశంసించారు. నిర్దేశిత సమయం ప్రకారం జరిగిన ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు టీ పోల్ యాప్‌లో నమోదు చేయాలని స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపల పోలింగ్ కేంద్రాల్లోని క్యూలో నిలుచున్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా ఏర్పాట్లు చేసామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలోఅదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, ఆయా మండలాల ఎన్నికల అధికారులు, పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

ఓటు హక్కు వినియోగించుకుంటున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, డిసెంబరు14 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణపేట మండలం సింగారం గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 25వ పోలింగ్ కేంద్రంలోని పదో వార్డు బూత్‌లో ఆమె ఓటు వేశారు. ఉదయం సరిగ్గా 8:25 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకు న్న కలెక్టర్ నేరుగా బూత్‌లోకి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళిపై వివరాలు తెలుసుకున్నారు. సింగారం గ్రామ మలుపు దారిలో ఉన్న కలెక్టర్ బంగ్లా సింగారం పరిధిలోని కౌరంపల్లి శివారులో ఉండటంతో, కలెక్టర్ ఓటు సింగారం గ్రామంలో నమోదైంది.ఈ నేపథ్యంలోనే ఆమె సింగారం పోలింగ్ కేంద్రంలో ఓటువేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడతలో దామరగిద్ద, నారాయణపేట,ధన్వాడ,మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో పోలింగ్ జరుగు తోందని చెప్పారు.జిల్లా కలెక్టరేట్ నుంచి వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని,అన్నిపోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. తానుకూడా సింగారం గ్రామంలోని పదోవార్డు పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మీడియాకు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 14 ప్రభాత వార్త: రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి నియోజక వర్గంలోని తలకొండపల్లి మండలంలోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వగ్రామం ఖానాపూర్‌లో సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఓటు హక్కునువినియోగించుకున్నారు.అనంతరం స్థానిక నాయకులతో మాట్లాడుతూ పోలింగ్ సరళి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, వార్డు సభ్యులకు మద్దతు విషయమై చర్చించారు. గెలుపు పరిస్థితిపై మండలం నాయకులను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే పర్ణికరెడ్డి సొంత గ్రామంలో బీజేపీ సర్పంచ్ గెలుపు

● ధన్వాడ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం

● 617 ఓట్ల భారీ మెజారిటీతో పంది జ్యోతి రాంచంద్రయ్య

ధన్వాడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త:ధన్వాడ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘన విజయాన్ని నమోదు చేసింది. బీజేపీ బలపరిచిన అభ్యర్థి పంది జ్యోతి రాం చంద్రయ్య ప్రత్యర్థులపై 617 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఫలితం ధన్వాడ మండల రాజకీయాల్లో బీజేపీకి కీలక మలుపుగా మారింది.ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం నుంచే ఆధిక్యం కొనసాగించిన జ్యోతి రాంచంద్రయ్య, చివరి రౌండ్‌వరకు అదే ఊపును కొనసాగిస్తూ స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు. ఫలితాలు వెలువడగానే బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.విజయం అనంతరం జ్యోతి రాం చంద్రయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ధన్వాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సొంత గ్రామంలో బీజేపీ జెండా ఎగరడం చారిత్రక విజయంగా అభివర్ణించారు. ధన్వాడ మండలం – గ్రామాల వారీగా సర్పంచ్ ఫలితాలుగ్రామం పేరు గెలిచిన పార్టీ గెలిచిన అభ్యర్థి ఓట్ల తేడా1 యంనోని పల్లికాంగ్రెస్ బి. నాగేష్ 17 ఓట్లు2 మంత్రోనిపల్లి బీజేపీఎన్. రవి 57 ఓట్లు3గన్‌ముక్లకాంగ్రెస్ సి. అనంతమ్మ 4 మందిపల్లి బీఆర్ఎస్ సురేందర్ రెడ్డి209 ఓట్లు5కంసాన్పల్లిబీజేపీ వరలక్ష్మి గౌడ్ 152 ఓట్లు6 గోటూరు కాంగ్రెస్ నాగమణి293 ఓట్లు7 కిష్టాపూర్ బీజేపీ కొండయ్య 8 రామకృష్ణయ్యపల్లి కాంగ్రెస్కవిత9తోలగుట్ట తాండ కాంగ్రెస్ రాందాస్ నాయక్ 3 ఓట్లు పాతపల్లి గ్రామంలో ఎన్నికల ఫలితం తేలాల్సి ఉంది.

రైతు బంధు కెసిఆర్ మానస పుత్రిక

రైతు బంధు రెండు సార్లు ఎగ్గొట్టారు యాసంగికి దిక్కులేదు : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, డిసెంబరు 14 ప్రభాతవార్త: మూడవ విడత సర్పంచ్ఎన్నికల సందర్భంగా యాపర్ల,గుమ్మడం, బూడిదపాడు,బనియాది పురం గ్రామాల బి.ఆర్.ఎస్ సర్పంచుల అభ్యర్థులు వెంకట్ రెడ్డి,నాగేష్,గూడెం.రవి,విజయ్ గౌడ్ గార్ల తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రజాసంక్షేమం పక్కన పెట్టీ ప్రభుత్వ సొమ్ముతోజల్సాలు చేస్తున్న ముఖ్యమంత్రికి మొదటి విడత ఎన్నికలో బుద్ధి చెప్పిన తీరు మారలేదని ఒక్కపూట ఫుట్ బాల్ ఆడడానికి 5 కోట్లతో స్టేడియం,రూ. 500 కోట్లతో లియోన్ మెస్సినీ పిలిపించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు.రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి చేయలేదనీ

ఓటుకు నోటు ఇవ్వవద్దు.. తీసుకోవద్దు

ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్న హెచ్.నర్సింహా

నారాయణ పేట, డిసెంబరు14 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లా లోగ్రామపంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచ్ నుంచి దేశ స్థాయిలో పార్లమెంట్, ప్రధాన మంత్రి ఎన్నికల వరకు ఏ ఎన్నికలైనా ఓటుకు నోటు ఇవ్వకూడదు, అలాగే ఓటర్లు నోటు తీసుకోకూడదు అని పిలుపునిస్తూ బిజ్వార్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిజ్వార్ శ్రీపడమటి ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా సాగిన ఈ ప్రచారం, శ్రీస్వామి వివేకానంద విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవాలనే ఆశతో కొంతమంది అభ్యర్థులు అప్పులు చేసి ఓటుకునోటు ఇవ్వడం వల్లఓడిన తర్వాత తీవ్ర ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇటువంటి దుర్ఘటనలుజరగకుండా ఉండాలంటే ఎన్నికల్లో ధనవినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచిం చారు. అభ్యర్థులు ఓటుకు నోటు ఇచ్చి అప్పుల పాలై, ఓటమి తర్వాత కుటుంబాలకు శోకం మిగిల్చే పరిస్థితి తేవద్దని, ఓటర్లు కూడా ధన ప్రలోభాలకు లోను కాక బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.పోటీ చేసిన అభ్యర్థులు, ఓటర్లలో ఆలోచనాత్మక మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని, సమాజంలో మంచి మార్పు కోసం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామని హెచ్.నర్సింహా తెలిపారు.

మూడో విడత ఎన్నికల విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు

●జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, డిసెంబరు14 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లా లో డిసెంబర్ 17న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు తప్పనిసరిగా హాజరుకావాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు.17న జిల్లాలోని మక్తల్, మాగనూరు, కృష్ణ,నర్వ, ఊట్కూర్ మండలాలలో నిర్వహించనున్న ఎన్నికల విధులకు ఉద్యోగులు విధిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించి హాజరు కాకపోతే, ఎన్నికలకమిషన్ నిబంధనల ప్రకారంకఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఉద్యోగుల సహకారం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం

ఉప్పునుంతల, డిసెంబరు 14 ప్రభాతవార్త : సాధారణ కుటుంబంలో పుట్టి , కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని జెండాలు మోసి ఈ స్థాయికి రావడం జరిగిందని గ్రామంలో అభివృద్ధి చేసి మరింత గుర్తింపు వచ్చేవరకు పోరాటం చేసేందుకు సర్పంచ్ అభ్యర్థిగా రంగంలో ఉన్నానని తమరి ఆశీర్వాదాలు ఉండాలని కోరుతూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందినచింత గాళ్ళ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రంగంలో దిగారు. నామినేషన్ పూర్తయిన వెంటనే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చింత గాళ్ళ శ్రీనివాసులుకు మద్దతుగా తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు,నాగర్‌కర్నూల్‌జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దతుగా రోడ్‌షో నిర్వహించారు.అదే విధంగా మండలంలోని మాజీ సర్పంచ్ విజయ లక్ష్మి ఇంద్రసేనారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్‌రెడ్డి,పెనిమిళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డికి మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ప్రతి గ్రామంలో అభ్యర్థికి మద్దతుగా శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ రోడ్‌షో నిర్వహించారు.రోడ్ షో కార్యక్రమం విజయవంతం చేయడానికి మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి,మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్‌రెడ్డి కృషి చేశారు.పార్టీ అభ్యర్థులు గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల నమల రేవంత్‌రెడ్డికి గిఫ్ట్‌గా అప్పగించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

అమరచింత మండలంలో 89 శాతం పోలింగ్

కొంకన్వానిపల్లి గ్రామంలో ఓటు వేయడానికి బార్లు తీరిన ఓటర్లు

అమరచింత డిసెంబర్ 14, ప్రభాతవార్త: అమరచింత మండలంలోని రెండో విడతల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలోఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు89 శాతం పోలింగ్ నమోదయిందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 7గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు భారీగా చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది వీల్ చైర్ ద్వారా సహకారం అందించారు. మండలంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఎన్నికలలో మొదటి సారీ ఓటు హక్కులు వినియోగించుకున్న యువతి యువకులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం : జిల్లా ఎస్పీ

గద్వాల టౌన్ డిసెంబర్ 14, ప్రభాతవార్త: జోగులంబ గద్వాల జిల్లాలోని అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల గ్రామాలలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశలలో పంచాయతీ ఎన్నికల పూర్తిస్థాయిలో ఈ ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు స్పష్టంగా పేర్కొన్నారు. కావున ఎన్నికల రెండో ఫలితాలు ప్రకటించినప్పటికీ ఈ ఎన్నికలలో పోటీచేసి గెలిచిన అభ్యర్థులు లేదా వారి యొక్క అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, భారీ బహిరంగ సభలు, బైక్ ర్యాలీలు ఆటోలకి బొలెరులకు డీజే బాక్సులు వంటి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిషేధమని వీటిని పాటించకుండా ఈ కార్యక్రమాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అన్నారు.

మూడో విడత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

శ్రీరంగాపూర్, డిసెంబరు 14 ప్రభాతవార్త: మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రం నగరాల, షేర్ పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే తూడిగారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనడం జరిగింది. నాగరాల గ్రామంలో మహదేవ్ అభ్యర్థిగాను శ్రీరంగాపురం లో రామచంద్రయ్య షేర్ పల్లి గ్రామంలో చిర్ల నాగరాజు కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరచడం జరిగింది. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ మెంబర్లను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగింది. గ్రామాలలో ఉన్నటువంటి అన్ని సమస్యలను పరిష్కరించ డంలో సర్పంచ్‌లకు తాను అండగా ఉంటానని పేర్కొనడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకుపోవడానికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని తెలపడం జరిగింది.

పోలింగ్ ప్రశాంతం

ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

మండలంలో 84.65 శాతం
అత్యధికంగా ఓటేసిన మహిళలు
ఓటేసిన ఎమ్మెల్యే జిఎంఆర్
ఓటింగ్ సరళిని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, డీఎస్పీ

చిన్న చింతకుంట, డిసెంబరు14 ప్రభాతవార్త: రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 84.65 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో 18 గ్రామపంచాయతీ సర్పంచులకు 174 వార్డులకు గాను 13 వార్డులు ఏకగ్రీవం కాగా 161 వార్డులకు ఎన్నికలు జరిగాయి. పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 31, 056 వేల ఓట్లు కు గాను 26వేల 292 వేల ఓట్లు పోలయ్యాయి. వీటిలో మహిళ ఓట్లు 16,061 వేల ఓట్లకు గాను13,451 ఓట్లు వేశారు. 14,995 వేల ఓట్లకు గాను12,841 ఓట్లు వేశారు. అత్యధికంగా మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఎస్పి వెంకటేశ్వర్లు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులచే పటిష్ట భద్రతను చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించారు. వికలాంగుల ఓటర్లును వీల్ చైర్లపై జిపి సిబ్బంది పోలింగ్ స్టేషన్ వరకు తీసుకెళ్లారు. అక్కడ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కొనసాగింది. ఆయా గ్రామాలలో వలస వెళ్లిన ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దమగ్నాపూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు పోలింగ్ బూత్ 1లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రపుతాప్

ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

బిజినేపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త: మండలంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.34 పంచాయతీలు, 292 వార్డులకు మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగింది. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొంతమంది చలిలో చంటి పిల్లలతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు కుటుంబ సభ్యుల సాయంతో వచ్చారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఉదయం 11 గంటల వరకు 52.9 శాతం పోలింగ్ నమోదైంది. ఒంటి గంట వరకు మొత్తంగా77.8 శాతం నమోదయింది. ఆదివారం కావడంతో ఓటర్ల సందడి ఎక్కువగా కనిపించింది. మొత్తం మండలంలో 61419 ఓటర్లకు గాను 23783 పురుషులు,23999 స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 47782 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 77.8 శాతం నమోదయింది. ఓటుహక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. పోలింగ్ సమయం ముగిసిన ఓటర్లు క్యూలైన్లో నిల్చడంతో ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పోలింగ్ సరళని పరిశీలించారు. ఉపాధి కోసం నగరాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థలాలకు వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను అధికారులు పర్యవేక్షించారు.

పోలింగ్ ను పరిశీలిస్తున్న ఎస్పీ

ఓట్లు వేసేందుకు క్యూ లైన్ లలో నిల్చున్న ఓటర్లు

కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- మోటార్ డ్రైవర్లకు అనుకూలంగా చట్టాలు మార్చాలి
- సీఐటీయూ నాయకులు డిమాండ్

జడ్చర్ల, డిసెంబర్ 14, ప్రభాతవార్త: మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రాన్స్పోర్ట్ యాక్ట్ ప్రకారంగా డ్రైవర్లు ప్రమాదం జరిగితే డ్రైవర్ దే బాధ్యతని, ఏడు సంవత్సరాల వరకు కఠిన కరాగార శిక్ష, పెనాల్టీ విధిస్తారని, డ్రైవర్ లైసెన్సు రద్దు చేసే రకంగా చట్టంలో మార్పులు తెచ్చారని,దీనివల్ల మోటార్ వర్కర్స్‌లో అభద్రత భావం నెలకొన్నదని సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ పేర్కొన్నారు. లారీ మోటార్ డ్రైవర్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జడ్చర్ల జనరల్ బాడీ సమావేశం ఆదివారం స్థానిక కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాల్లో మోటార్ డ్రైవర్లకనుకూలంగా మార్పు తీసుకురావాలని, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టం చేసి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ బాదేపల్లి గంజిలోగల మోటార్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ ఆఫీసును పునరుద్ధరించి కార్మిక వర్గానికి కేంద్రంగా సకల కార్మికుల సమస్యలకు వేదికగా ఆఫీసు నిర్మాణం చేసివేలాది కార్మికులకుసిఐటియు కేంద్రంగా నెలకొల్పాలని తెలిపారు. దీనికి మోటార్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సిఐటియు సీనియర్ నాయకులు కమర్ అలీ మాట్లాడుతూ నేటి పాలకవర్గాలు కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ సకల కార్మికుల వేదికగా కార్యాలయం పనిచేయాలని త్వరలో చేపట్టే నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని మున్సిపల్ కార్మికుల తోడ్పాటు సహకారం ఉంటుందని తెలిపారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య మాట్లాడుతూ బాదేపల్లిలోని సిఐటియూ కార్యాలయం పునరుద్ధరణ చేపట్టడం సంతోషకరమని ,దాని నిర్మాణానికి తమ వంతు సహకారం అందించి, కార్మిక వర్గానికి సమస్యల పరిష్కారానికి వేదికగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్‌మాట్లాడుతూ కార్మిక కర్షక వ్యవసాయకూలీల ఐక్యతతో పాటు పారిశ్రామిక కార్మికులు నిర్మాణరంగ కార్మికులు మోటార్ రంగంలోని కార్మికులు సకల కార్మికులకు వేదికగా కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టాలని దీనికిఅందరి తోడ్పాటు అందించాలని తెలిపారు ఈ సమావేశానికి మోటార్ లారీ డ్రైవర్ యూనియన్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కలీం అధ్యక్షత వహించారు, ఇందులో ఉపాధ్యక్షులు నరసింహ చారి,ఎంఏ పాషా, జాయింట్ సెక్రటరీలు రహీం,హఫీజ్, యాదయ్యలు పాల్గొని మాట్లాడారు ఆర్టీసీ ఎస్డబ్ల్యు ఎఫ్ సీనియర్ నాయకులు మున్నా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఉప్పరపల్లిలో పంచాయతీ పోరు ప్రచారంలో ఎన్నారైలు

ఉప్పునుంతల, డిసెంబరు 14 ప్రభాతవార్త: అమెరికాలో స్థిరపడి తమ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో అమెరికా నుంచి వచ్చి స్వగ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన అభ్యర్థికి మద్దతుగా శనివారం అమెరికా నుంచి ఉప్పరపల్లి గ్రామానికి చేరుకున్నారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ బొజ్జ మోహన్ రెడ్డి తనయులు బొజ్జ రవీందర్ రెడ్డి, బొజ్జ అమరేందర్ రెడ్డిలు గత కొన్నేళ్లుగా అమెరికాలో స్థిరపడ్డారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో ఈనెల 17న జరుగు గ్రామపంచాయతీ ఎన్నికలకు తమ కుటుంబ సభ్యురాలు బొజ్జమోహన్ రెడ్డి రెండో కుమారుడైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పనిచేస్తున్న ఎన్ఆర్ఐ అడ్వైజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి సతీమణి బొజ్జ గీత బరిలో నిలిచారు. తన సోదరుడు అమరేందర్ రెడ్డి సతీమణి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలవడంతో సోదరుడైన బొజ్జ రవీందర్‌రెడ్డి అమెరికా నుంచి శనివారం నేరుగా స్వగ్రామైన ఉప్పరపల్లి చేరుకొని ప్రజల వద్దకు వెళ్లారు. తన తండ్రి గ్రామానికి అందించిన విద్య, తాను గ్రామంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తుచేస్తూ భవిష్యత్తులో తమ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే బొజ్జ గీత సర్పంచ్ గా గెలిపించాలని కోరుతూ ఓటర్ల ఆశీర్వాదాలు పొందుతున్నారు. గ్రామంలో అమెరికా నుంచి వచ్చారని ఓటర్లు చర్చించుకుంటున్నారు. బొజ్జ గీతకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటేసిగెలిపించాలని కోరుతూ ఆదివారం ఉదయం ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్ల ఆశీర్వాదం పొందుతున్నారు. ఉప్పరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అనంత విజయలక్ష్మి ఇంద్రసేనారెడ్డి గెలిపించాలని అతని సోదరుడు మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేస్తూరింగ్‌గుర్తుకు ఓటేసి గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. తన హయాంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తన గెలుపుకు సోపానాలని సర్పంచ్ అభ్యర్థి విజయ లక్ష్మి ఇంద్రసేనారెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

ఉప్పరి పల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎన్నారైలు బొజ్జ రవీందర్ రెడ్డి, బొజ్జ అమరేందర్ రెడ్డి

నూతన సర్పంచికి ఘన సన్మానం

వంగూరు, డిసెంబర్14 ప్రభాతవార్త: వంగూరు మండల కేంద్రానికి చెందిన పురుగుల యాదయ్య మొన్న జరిగిన స్థానిక ఎన్నికలలో వంగూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో గ్రామ యువకులు, వివిధ కులసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో సర్పంచ్ యాదయ్యతో పాటు 11 వార్డు సభ్యులకు శాలువా, పూలమాలతో సన్మానించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ నాపై నమ్మకాన్ని ఉంచి నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధిపరిచే విషయంలో ప్రజల భాగ్యసమియంతో ముందుకెళ్లి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు వేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్‌రావు, నాయకులు డిండి బాలస్వామి, ఎల్లా గౌడ్, వార్డు సభ్యులు మురళి, భాస్కర్, మల్లేష్, రఫీ, శివకుమార్, సుమన్, సాయిలు, చంద్రయ్య తదితరులున్నారు.

అమల్లో ఎన్నికల కోడ్

- విజయోత్సవాలకు అనుమతి లేదు
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్త: రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు మూడు దశల ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసా గుతుందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల మొదటి, రెండో విడతల ఫలితాలు ప్రకటించినప్పటికీ గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు వంటి ఎలాంటి ఉత్సవాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.మూడు విడతల పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు విజ యోత్సవాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని పేర్కొంటూ, లీదిది అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను ప్రతి ఒక్కరూతప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే ఏ చర్యనైనా సహించబోమని, అలాంటి ఘటనలు జరిగితే వెంటనే చట్టపరమైనకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యప్రక్రియ ప్రశాంతంగా,సజావుగా సాగాలంటే ప్రజలు,నాయకులు, అభ్యర్థులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

జూరాలలో పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా ఎస్పీ

జూరాలలో అధికారులకు పలు సూచనలు చేస్తున్న ఎస్పీ సునీతా రెడ్డి

ఆత్మకూరు డిసెంబర్ 14, ప్రభాతవార్త; ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి జూరాల గ్రామంలో జరుగుతున్న పోలింగ్ కేంద్రం వద్ద సందర్శించి పోలింగ్ సాగాలని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆత్మకూరు మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు పక్షపాత ధోరణితో కాకుండా విధి నిర్వహణలో అభిప్రాయ భేదాలకు తావు లేకుండా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలో పోలీసు భద్రత, పటిష్ట చర్యలు చేపట్టిన విజయాన్ని ఆత్మకూర్ పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రెండవ విడుదల జరుగుతున్నఎన్నికలు మండలంలోని జూరాల, పిన్నంచర్ల గ్రామాల్లో సమస్య ఆత్మక గ్రామాలకు గుర్తించిన పద్యంలో ప్రతిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహిస్తున్నట్లుగా ఎస్పి వివరించారు.జిల్లా ఎస్పీ వెండి వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్ రావు,ఇంటిలిజెన్స్ డిఎస్పి ఆనంద్‌రెడ్డి, ఆత్మకూరు ఎస్సై జయన్న, శ్రీరాంగాపురం ఎస్ఐ హిమబిందు తదితరులతో పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్

ఈదులపల్లి శ్రీనును పరామర్శిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, డిసెంబర్14 ప్రభాతవార్త: ఇటీవల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురైన చొక్కనపల్లి గ్రామానికి చెందిన ఈదులపల్లి శ్రీను మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసి వెల్దండ గ్రామసర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ చికిత్స పొందుతున్న శ్రీనివాస్‌కు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించాం. కార్యక్రమంలో బాబా, మల్లేష్‌తో పాటు తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కొట్ర స్వతంత్ర సర్పంచ్

**-నూతన సర్పంచ్ దంపతులను సన్మానించిన ఎమ

వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ కేంద్రాల పరిశీలన

వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ కేంద్రాలలోని అధికారుల విధులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల టౌన్ డిసెంబర్14, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.ఆదివారం ఉదయం ఐడిఓసి సమావేశపు మందిరంలో వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ ఐజ, మల్దకల్, రాజోలి, వడ్డేపల్లి మండలాల్లో పోలింగ్ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రెండో విడత ఎన్నికలు జరిగే నాలుగు మండలాల్లో మొత్తం 74 గ్రామ పంచాయతీలలో 18 జీపీలు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌తో పాటు 494 వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో మొత్తం 567 మంది ప్రిసైడింగ్ అధికారులు, 818 మంది ఓపిఓలు విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీలలో మొత్తం 1,12,807 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.ఇందులో 57,094 మంది మహిళలు, 55,710 మంది పురుషులు,ఇతరులు ముగ్గురు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి పోలింగ్ సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేస్తారన్నారు. జోనల్, స్థానిక మండల స్థాయి అధికారులు, పోలీస్ యంత్రాంగం, ఇతర సిబ్బంది పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన సర్పంచ్‌కి సన్మానం

గెలుపొందిన సర్పంచ్ సత్యమ్మను సన్మానిస్తున్న దృశ్యం

మద్దూరు, డిసెంబరు14 ప్రభాతవార్త : మద్దూరు మండలం నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన ఆశంగారి సత్యమ్మను రాజు గౌడ్ మద్దూరు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు రాజుగౌడ్, ఉపాధ్యక్షులు గోపాల్‌గౌడ్, జనరల్ సెక్రటరీ జికె. శ్రీనివాస్ గౌడ్ శాలువాలతో సర్పంచ్ సత్యమ్మను సత్కరించారు. గ్రామాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మాణిక్యప్ప గౌడ్, మనోజ్ గౌడ్, భాస్కర్ గౌడ్, శంకర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్ హాస్పిటల్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలి

- ఎన్నికల విధులలో గాయపడినందుకు వేతనంతో కూడిన ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 14,ప్రభాతవార్త: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగిన మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం మాచన్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న శివకుమార్ అనే ఉపాధ్యాయుడు 11న తెల్లవారుజామున కాల కృత్యాలు పూర్తి చేసుకునే సమయంలో పోలింగ్ కేంద్రం(పాఠశాల) ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ వద్ద పాకర ఉండడం వల్ల జారిపడి పెద్దప్రమాదానికి గురయ్యారు. హైదరాబాద్‌యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఎన్నికల విధుల్లో ఉంటూ ప్రమాదానికి గురైనశివకుమార్‌ను జిల్లాఉన్నతా ధికారులు పరామర్శించాలని,చికిత్స ఖర్చును మొత్తం రాష్ట్ర ఎన్నికల కమిషన్(ప్రభుత్వం) భరిం చేటట్లు జిల్లా అధికారుల చర్యలు చేపట్టాలని మరియు కోలుకునే వరకు వేతనంతో కూడిన ప్రత్యేక సెలవులను మంజూరుచేయాలని తెలంగాణరాష్ట్రఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కే.రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గ్రామ పంచాయతీ రెండవ విడత ఓట్ల లెక్కింపును పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి...

మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం చిన్న చింత కుంట మండలం,దేవరకద్ర మండలంలో పర్యవేక్షించారు. చిన్న చింతకుంట మండలంలోని బండర్‌పల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాన్ని ఆమె సందర్శించి కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం దేవరకద్ర మండలంలోని గూరకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లెక్కింపు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ననుసరించి వీడియోగ్రఫీతో పారదర్శకంగా ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

మిడ్జిల్, డిసెంబర్14,ప్రభాతవార్త: రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సరళిని మిడ్జిల్ మండలం గ్రామపంచాయతీల్లో అదనపు రెవెన్యూ కలెక్టర్,నోడల్ ఆఫీసర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ మధు సూదన్ నాయక్ పరిశీలించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బోయిన్పల్లి,మల్లాపూం, మల్లాపురంపల్లి, వాడియాల్,వెలుగొముల, బైరంపల్లి,రాణిపేట్, పసుపుల గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను పోలింగ్ స్టేషన్‌లో వారేగా పరిశీలించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉన్నటువంటి కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట మిడ్జిల్ మండల తహసిల్దార్ పులి రాజు ఉన్నారు.

అమరచింత మండలంలో గెలిచిన సర్పంచులు వీరే

అమరచింత డిసెంబర్ 14, ప్రభాతవార్త; అమరచింత మండలంలోని రెండో విడతలో జరిగిన 12 గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి.ధర్మాపూర్, కాంగ్రెస్ సర్పంచ్ దాసరిసావిత్రమ్మ, ఈర్లదిన్నె కాంగ్రెస్ చుక్క వెంకటమ్మ, విజయభారతి, పామిరెడ్డి పల్లె బాలయ్య, కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు, మిట్టనందిమల్ల సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు వడ్డే శ్రీనివాసులు, కొంపనివాని పల్లె కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అంకె మణెమ్మ, నందిమల్ల గ్రామ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్,సింగంపేట గ్రామ సర్పంచ్‌గాసలోమి టీఆర్ఎస్, మస్తీపూర్ గ్రామ సర్పంచ్ గా సాంబశివుడు టిఆర్ఎస్, చంద్ర గట్టు సర్పంచ్‌గా శశికళ టిఆర్ఎస్, చంద్ర నాయక్ తండ సర్పంచ్ కృష్ణ నాయక్ బిజెపి, కృష్ణంపల్లి గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి బిజెపి విజయం సాధించారు. గెలుపొందిన నూతన సర్పంచులకు ఎన్నికల అధికారులు నియామక పత్రాలు అందజేశారు.

మండలంలో గెలుపొందిన సర్పంచులు వీరే

బిజినేపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త: అల్లీపూర్ జంగిడి కోటేశ్వర్ , వెంకటాపూర్ నరసింహారెడ్డి , సల్కర్ పేట అబ్బ రాములు, వసంతాపూర్ గడ్డంపల్లి ప్రశాంత్ రెడ్డి, వెల్గొండ నాగోలు నాగిరెడ్డి, కారుకొండ సురభిఉమారాణి, బోయాపూర్ డి. ప్రణీత, లట్టుపల్లి మారేపల్లి శివలీల, లింగసానిపల్లి పిట్టల చంద్రకళ, మమ్మాయిపల్లి ఏటవాళి సరోజనమ్మ, గౌరారం ఎండి జైనలాబుద్దిన్, మహదేవునిపేట ఆంజనేయులు ,వట్టెం పిట్టల జ్యోతి, గంగారం లక్ష్మమ్మ, ఖానాపూర్ మట్ట ఇందిరమ్మ, గుడ్లనర్వ లేట్లబాలస్వామి, పాలెం బోనాసి రామకృష్ణ, శాయిన్పల్లి కొంగరి శంకర్, పోలెపల్లి పానుగంటి మాధవి, చిన్నపీర్ తండా మునీందర్‌నాయక్, గౌరారం తండా వి.జ్యోతి , భీమ్యా తండా రాత్లావత్ రామచందర్, మీట్యాతండా ఇస్లావత్ పూల్య నాయక్ , పెద్దతండా రాత్లావత్ సక్రు, కారుకొండ తండా మూడావత్ గోపాల్, ఎర్రకుంట తండా మూడావత్ కృష్ణ , ఉడుగుల కుంట తండా కే.బుజ్జి, వసురాం తండా రాత్లావత్ విజయ, రాంరెడ్డిపల్లి తండా పాత్లవత్ సాలీ , నక్కల చెరువు తండా వర్త్యవత్ గోరి, బోరు సుగడ్డ తండా కేతావత్ లలిత , కల్వకుంట్ల తండా కేతావత్ సరోజ ఉన్నారు.

ఒక్క ఓటుతో నెగ్గిన కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి

- ఉత్కంఠగా మారిన గూడూరు ఫలితం

చిన్నచింతకుంట, డిసెంబర్14,ప్రభాతవార్త: చిన్నచింతకుంట మండలంలోని గూడూరు గ్రామంలో జరిగిన గ్రామ పంచాయతీకి సంబంధించి ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా మారింది. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో రాత్రి వరకు కాంగ్రెస్ అభ్యర్థి శేఖర్ కు 279 ఓట్లు రాగా, మరో రెబల్ అభ్యర్థి అయిన భీమన్నగౌడ్ కు 280ఓట్లు వచ్చాయి.దీంతో ఒక ఓటుతో భీమన్న గౌడ్ గెలుపొందినట్లు అధికారులు తెలిపారు.అయితే అంతకుముందు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా మూడు ఓట్ల ఆధిక్యం భీమన్న గౌడ్ కు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శేఖర్ రీకౌంటింగ్ కు కోరారు. దీంతో అధికారులు మళ్లీ రికౌంటింగ్ నిర్వహించగా, ఒక్క ఓటుతోనే భీమన్నగౌడ్ గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు .మొత్తం మీద గూడూరు ఫలితం చివరిదాకా ఉత్కంఠ గా మారింది.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బందోబస్తు

- శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
- ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి, డిసెంబరు14 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పరిధిలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, మదనాపూర్, అమరచింత, మండలాలలో ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన చిట్యాల, రాజపేట, కానాయిపల్లి, మదనాపూర్, జూరాల, పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించి ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని తెలిపారు. అలాగే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి-భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు.5మండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అనంతరం పోలింగ్ కౌంటింగ్ సమయం లో అత్యంత అప్రమత్తంగా ఉండికట్టుదిత్తమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలింగ్ కౌంటింగ్ సమయంలో ప్రజలుపోలీసువారికి సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రీజనల్ ఇంటలిజెన్స్ డిఎస్పీ ఆనంద్ రెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, కొత్తకోట ఎస్సై ఆనంద్,మాదనపూర్ ఎస్సై శేఖర్ రెడ్డి, ఆత్మకూరు ఎస్సై జయన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు, డిసెంబరు 14 ప్రభాతవార్త : స్థానిక సర్పంచ్ ఎన్నికల మూడో విడత ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం శ్రీరంగాపురం మండలం లోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మీ గ్రామ సర్పంచ్ గా గెలిస్తే గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలతో అభివృద్ధి చెందుతాయని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 3వ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గం లోని శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారానికి గ్రామాలలో అపూర్వ స్పందన లభించింది. రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలతోపాటు రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందనిఅన్నారు. గ్రామాలు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయని రాబోయే మరో మూడు సంవత్సరాలతో పాటు వచ్చే పదిసంవత్సరాల కాలంపాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులపై వేసి గెలిపించాలని అన్నారు.కొంతమంది మోసపూరితంగా ఓటు వేయించుకొని గ్రామాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు ఆలోచించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి సర్పంచ్‌లుగా గెలిపించాలని ఆయన సూచించారు.గ్రామ సర్పంచ్లతో పాటు వార్డు నెంబర్లను కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులకు మీ అమూల్యమైన ఓటు వేయవలసిన అవసరం ఉందని అన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలనీ అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ ఓటును వృధాగా ఇతర పార్టీలకు వేస్తే ప్రయోజనం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో అధ్యక్షులు కోదండ రామిరెడ్డి,పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు శ్రీహరి రాజు, రంజిత్, దయాకర్‌రెడ్డి, షకీల్, సురేందర్‌గౌడ్, వెంకటేష్ సాగర్, రాములుయాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం

ప్రచారంలో ఓట్లు అడుగుతున్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

ఇటిక్యాల డిసెంబర్14, ప్రభాతవార్త; ఉమ్మడి ఇటిక్యాల మండలం లో 29 గ్రామపంచాయతీలు ఉండగా నామినేషన్లు ఉపసంహరణ అనంతరం ఆర్. గార్లపాడు. వావిలాల. మొగలిరావ ల్ చెరువు గ్రామాలు ఏకగ్రీవంగా ఆ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికయ్యారు. మరో 26 గ్రామాలకు మూడవ విడత ఈ నెల 17వ తేదీన సర్పంచ్ వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహిస్తుండగా ముమ్మురంగా కాంగ్రెస్. బిఆర్.ఎస్ పార్టీ. స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు పోటాపోటీగా ముమ్మురంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం తిమ్మాపురం గ్రామంలో బిఆర్.ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాగమ్మ గ్రామంలో ని ఇంటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. అలాగే ఎర్రవల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థి రాజు నిర్మల ప్రచారంలో ముందుకు సాగుతూ తమను గెలిపిస్తే ఎర్రవల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికి మరియు పేద ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామంటూ ఓటర్లను కలుస్తూ ముందుకు సాగుతున్నారు. అలాగే ఎన్నికలు జరిగే అన్ని గ్రామాలలో తమను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో సి.సి. రోడ్లు. డ్రైనేజీల నిర్మాణాలు. వీధిలైట్లు ఏర్పాటు. అర్హులైన వారికి రేషన్ కార్డులు. పింఛన్లు. ఇతర మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఇటికాల మండలంలో మునగాల. కొండేరు. షేక్ పల్లి. తిమ్మాపురం. బీచుపల్లి. ఎర్రవల్లి గ్రామపంచాయతీలలో పోటీ చేసిన అభ్యర్థులు నువ్వా... నేనా అంటూ బలంగా పోటీ ఇవ్వగలుగుతున్నారు. ఇప్పటికే దూరంగా ఉన్న ఓటర్లను ఓటు వేసేందుకు రావాలని గ్రామాలలో పోటీచేసిన సర్పంచ్ అభ్యర్థులందరూ రప్పించే పనిలో నిమగ్నమయ్యారు. మూడవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుండగా శని. ఆదివారం రోజులలో అభ్యర్థులు ముమ్మురంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఎన్నికలకు పటిష్ట భద్రత

- డీఐజి ఎల్.ఎస్. చౌహాన్ తనిఖీ
- ఎస్పీ జానకీతో కలిసి టంకరలో పోలింగ్ కేంద్రాల పరిశీలన
- సమస్యాత్మక కేంద్రాలపై నిఘా పెంచాలని సూచన

పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను డీఐజీకి వివరిస్తున్న ఎస్పీ జానకీ

మహబూబ్‌నగర్, హన్వాడ, డిసెంబర్14, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జోగులాంబ జోన్ డీఐజి ఎల్.ఎస్. చౌహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకితో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించి, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీకి డీఐజి సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, హన్వాడ ఎస్సై వెంకటేష్‌తో పాటు ఇతర అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపొందిన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

జీరెల్లి సర్పంచ్‌గా గెలుపొందిన కవితరాధాకృష్ణ రెడ్డిలను అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల టౌన్ డిసెంబర్14, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గద్వాల మండలం పరిధిలోని కొండపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కృష్ణ రెడ్డి సర్పంచ్‌గా గెలుపొందారు. అదే విదంగా బీరెల్లి గ్రామ సర్పంచ్‌గా గౌనీ కవితా రాధాకృష్ణ రెడ్డి గెలుపొందారు.ఈ సందర్భంగా ఆదివారం గద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని నూతన సర్పంచ్‌ల తో పాటు వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన సర్పంచ్‌లుగా గెలుపొందిన వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడని, ప్రజలు నమ్మకంతోనే గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.అనంతరం సర్పంచ్‌లు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి కోసంతమకు అవకాశం కల్పించి,గెలుపు కోసం సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా డి సి సి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు రమేష్ నాయుడు, గోపి రెడ్డి, గోపాల్, కృష్ణ రెడ్డి, నర్సింహులు,రాఘవ బంగారు, రామేశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల పెద్దలు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

నాలుగు చోట్ల బిఆర్ఎస్, రెండు చోట్ల బీజేపీ సర్పంచులు గెలుపు

చిన్నచింతకుంట, డిసెంబరు14 ప్రభాతవార్త: రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. మండలంలో మెజార్టీ గ్రామాలలో సర్పంచులుగా గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మండలంలోని 11 గ్రామాలలో సర్పంచులుగా కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 1. లాల్ కోట సర్పంచ్ గా కురువ గోపాల్, 2. పర్దిపూర్ గ్రామ సర్పంచ్ గా శివకుమార్, 3. నెల్లికొండి గ్రామ సర్పంచ్ గా సుకన్య, 4.పెద్ద వడ్డెమాన్ గ్రామ సర్పంచుగా ఈశ్వర్ సింగ్,5.చిన్న వడ్డేమాన్ గ్రామసర్పంచ్‌గా వట్టెంస్వప్న శివకుమార్, 6.ఎదులాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఆంజనేయులు గౌడ్, 7.మద్దూర్ గ్రామ సర్పంచ్‌గా దామోదర్ యాదవ్,8. అల్లిపూర్ గ్రామ సర్పంచ్ గా శారదలక్ష్మారెడ్డి,9.కురుమూర్తిగ్రామ సర్పంచ్‌గా కురుమన్న,10. అమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా రంజిత్ కుమార్,11. సీతారాంపేట్ గ్రామ సర్పంచ్ గా ఉస్సేన్ బి.హుస్సేన్‌లు ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు నాలుగు గ్రామాలలో సర్పంచులుగా గెలుపొందారు1.పల్లమర్రి గ్రామసర్పంచ్‌గాఏసమోని లక్ష్మి, 2.గోప్య నాయక్ తండ గ్రామ

ఆదరించండి అభివృద్ధి చేస్తా..

నారాయణఖేడ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : దరించండి అభివృద్ధి చేస్తానని నారాయణఖేడ్ మండల పరిధిలోని ఆకుల లింగపూర్ గ్రామానికి కాంగ్రెస్ అభ్యర్థి ఈడిగి పోచమ్మ లక్ష్మగౌడ్ అన్నారు. ఆయన ఆదివారం గ్రామస్తులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు.ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని రంగాల అభివృద్ధి చేస్తానని చెప్పారు.ముఖ్యంగా గ్రామంలో రోడ్లు డ్రైనేజీ నీటి సరఫరా పకడ్బందీగా చేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా స్థానికంగా గ్రామంలో అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

భారీ మెజారిటీతో గెలిపించాలి
మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్,డిసెంబర్14ప్రభాతవార్త:ఆర్ఎస్ అభిత్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన వివిధ గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో నారాయణఖేడ్ మండలం మండలంలో వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు,వారి ప్యానల్ తరుపున ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా నర్సాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన విజయ హనుమంతు గారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అదే విధముగా బి. హుక్రాన గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మడపతి రాచక్యమరపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జటోత్ పుణ్య నాయక్,ర్యాకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన భూషణం,తుర్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కుమ్మరి పరమేష్ ఇలా అన్ని గ్రామాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులకు బారి మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు కోరిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక పని చేయలేదు అని ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాండ్ పేపర్ రాసి ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీమండలకో ఆప్షన్‌సభ్యులు నవాబ్, రామకృష్ణ,, శీనివాస్, నారాయణ, దస్తగిరి హనుమంత్,మాల్ రెడ్డి, అఖిమ్, ధ్యానిల్ అమృత్ రావు,మారుతి రావు,శేఖర్ రావు, హనుమన్లు మహారాజు, భూమయ్య, అంజి రెడ్డి, అంజయ్య,సాయ గౌడ్, గోపాల్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

జనసంద్రంగా మారిన జగత్ జనని క్షేత్రం..
పాపన్నపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం. రెండవ శనివారం,ఆదివారం రెండు రోజులు సెలవు రోజులు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, సారెతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. వెండి కళ్ళు, కిరీటం, హారంతో అమ్మవారు భక్తులకు శోభాయమానంగా దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వనదుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. ఏడుపాయల క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బంది తో గట్టి బందోబస్తు నిర్వహించారు.

కత్తెర గుర్తుకు ఓటు... గ్రామాభివృద్ధికి చోటు..

నారాయణఖేడ్,డిసెంబర్14ప్రభాతవార్త:అయ్యా...అమ్మా... ఒక్క...చాన్సు...ప్లీజ్...నీ ఓటు నాకే వేసి ఆశీర్వదించు అని మధ్వార్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ క్యాండిడేట్ బేగరిస్వరూప సంజీవులు ప్రచారంలో వేడుకుంటున్నారు. ఆదివారం గ్రామంలో వివిధ వార్డులలో తన మద్దతు దారులతో కలిసి ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యల్ని తీర్చడమే ప్రధాన కర్తవ్యంగా కృషి చేస్తున్నానన్నారు.తనకు గ్రామస్తులంతా అండగా ఉండి ఆశీర్వదించారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన ఉందని గ్రామస్తుల,అన్ని వర్గాల ప్రజల అండదండలు,సహకారంతో అద్భుతం విజయం సాధిస్తానని చెప్పారు.ఆయన వెంట గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటిని పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి

అభ్యర్థులు ఆత్మపరిశీలన చేసుకోవాలి

గుమ్మడిదల డిసెంబర్ 14 ప్రభాతవార్త

గుమ్మడిదల మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. గెలిచిన అభ్యర్థులు పదవులు చేపట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, ఓడిన అభ్యర్థులు ఫలితాలను అంగీకరిస్తున్నారు. అయితే ఈ ఎన్నికలు గ్రామాల్లో ఒక కీలక ప్రశ్నను మిగిల్చాయి – గెలుపు కోసం అనుసరించిన మార్గాలు సరైన వేనా ? ఒకసారి మీ ఆత్మ పరిశీలనచేసుకోండి?గ్రామపరిపాలన మాత్రం నిజాయితీగా చేయండి?

మీగెలుపుకోసంఅమాయక ప్రజలను బలి చేస్తారా?ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఓటర్లను మభ్యపెట్టేందుకు మద్యం, డబ్బులు, వ్యక్తిగత ప్రలోభాలు ఉపయోగించారనే విమర్శలు వెల్లువెత్తాయి. గెలవాలన్న ఆతృతలో ఒకరిపై ఒకరు ఆరోపణలు, విభేదాలు పెరిగి, చివరకు గ్రామఐక్యతే దెబ్బతిన్న పరిస్థితి కనిపించింది.

ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గ్రామ పెద్దలు, అవగాహన కలిగిన పౌరులు అభిప్రాయపడుతున్నారు.గెలిచిన సర్పంచ్ లకు గ్రామ సమాజం ఇచ్చే సందేశం ఏమిటంటే –మీ గెలుపు వ్యక్తిగత విజయం కాదు, గ్రామ ప్రజలు మీపై పెట్టిన నమ్మకానికి నిదర్శనం. ఎన్నికల సమయంలో జరిగిన తప్పులు ఏవైనా ఉంటే, ఇకనైనా పునరావృతం కాకుండా పాలన సాగించాలి.అన్ని వర్గాలను కలుపుకుని, రాజకీయ కక్షలు లేకుండా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి. యువతకు మద్యం కాదు – మార్గదర్శనం ఇవ్వాలి. డబ్బు రాజకీయాలు కాదు – అభివృద్ధి రాజకీయాలు చేయాలి. అన్ని గ్రామంలోని రాజకీయ సీనియర్ ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఓడిన అభ్యర్థులకు సమాజం చెప్పేది ఓటమి శాశ్వతం కాదు. ప్రజాసేవకు ఇంకా అనేక అవకాశాలు ఉన్నాయి. గెలిచిన వారితో కలిసి గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరించడం ద్వారా ప్రజల గౌరవాన్ని సంపాదించుకోవచ్చు.

విమర్శలు కాకుండా సూచనలతో ముందుకు రావడం ప్రజాస్వామ్యానికి బలం చేకూరుస్తుంది.గ్రామ యువతకు స్పష్టమైన హెచ్చరిక మద్యం, డబ్బుల కోసం ఓటు వేయడం అంటే మీ గ్రామ భవిష్యత్తును తాకట్టు పెట్టడమే. మీఓటు విలువను గుర్తించి, ప్రశ్నించే చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. గ్రామ మార్పు యువత చేతుల్లోనే ఉంది.

ఎన్నికల్లో సామాజిక మాధ్యమం జోరు...

నారాయణఖేడ్, డిసెంబర్,14 ప్రభాతవార్త : పల్లెల్లో సర్పంచ్ ఎన్నికలు దగ్గర పడుతున్నా నేపత్యంలో ప్రచారం ముమ్మారంగ చేస్తున్నారు. గతంలో ఎక్కువగా మొబైల్ ఫోన్లు లేకపోవడంతో వాల్ పోస్టర్లు,విజిటింగ్ కార్డులు,కరపత్రాలు బ్యానర్లతో ప్రచార చేపట్టేవారు.ఇప్పుడు అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఎక్కువగా మొబైల్ లోని ప్రచారం చేసుకుంటున్నారు.చిన్న పెద్ద ,మహిళ అని తేడా లేకుండా ఎక్కడ చూసిన ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ఫోన్లు ఉన్నాయి.దాంతోపాటు ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్,వాట్సప్, యూట్యూబ్ తో ఒక ఫోటో పెట్టుకొని ఫలానా అభ్యర్థిగా ఈ వార్డు ఈ గ్రామానికి పోస్ట్ చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారు.అయితే ఏదైనా ఫ్లెక్సీలు కట్టాలన్న మైకులు ద్వారా ప్రచారం నిర్వహించాలన్న వాటికి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వీటికి పెద్ద అనుమతి లేకపోవడంతో వారికి అనుకూలంగా ఉన్న వారు సైతం మిత్రులు, బంధువులు ప్రతి గ్రూపులో పోస్ట్ చేస్తు రోజు వారి కార్యక్రమాలు పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నారు. అలా పోటీ చేసే ప్రతి ఒక్కరు సోషల్ మీడియాతో అధికంగా కనిపిస్తున్నారు. గ్రామాల్లో 10 నుంచి 15 గ్రూపులు క్రియేట్ చేసి ఒక ఊర్లో దాదాపు వెయ్యి మందికి సందేశం పంపేలా ఏర్పాటు చేసుకున్నారు. క ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని సైతం ఆ గ్రూపుల చేర్చి వారికి సైతం సందేశాలు పంపుతున్నారు. ఒకవైపు సర్పంచు వార్డ్ మెంబర్ నిలబడిన అభ్యర్థులు విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ,పోలీసు యంత్రంగం మాత్రం ప్రత్యేకంగా నిఘా పెట్టారు.ఒక వేళా ప్రచారానికి సంబంధించినవి పెడితే ఎలాంటి అభ్యంతరం లేకపోయినప్పటికీ రెచ్చగొట్టే విధంగా కానీ, ఇతరులను నిందిస్తూ ఉన్న విషయాలు గానీ అసభ్యకరంగా ఉన్న గాని వారిపై చర్యలు తీసుకుని అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతంలో సోషల్ మీడియా పై ఫోకస్ చేస్తున్నారు.కాబట్టి సామాజికమధ్యంలో రెచ్చగొట్టే విధంగా గాని నిందిస్తే అట్టి వారిపై పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నారాయణఖేడ్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సీనియర్ నాయకులు నగేష్ షెట్కార్ అన్నారు. ఆదివారం ఆయన చప్టా కె గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తో కలిసి ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు.మెత్రి సునీతమ్మ అశోక్ రిమోట్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలనికోరారు.గ్రామాన్నిఅన్నిరంగాలలో సర్వతోముఖా భివృదకి ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి చేపడతామన్నారు.చాప్ట గ్రామాన్ని గతంలో తామే అభివృద్ధి చేశామని,ఇప్పుడు కూడా తామే అభివృద్ధి చేస్తామని ఆయన ప్రజలతో అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంతో ఒరిగేదేమి లేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన పార్టీ గులాబీ పార్టీని అన్నారు. ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ఆడబిడ్డ కాంగ్రెస్ సీఎం నాయకులు మాజీ సర్పంచ్ నారాయణ,,నందు, కొండలరెడ్డి తదితరులున్నారు

యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న రామకోటి రామరాజు

గజ్వేల్ టౌన్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):గ్రామగ్రామాన రామభక్తిని మేల్కొల్పుతూ ప్రతి భక్తునిచే రామనామాన్ని లిఖింపజేస్తున్న రామకోటి రామరాజు నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. శ్రీ రామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆదివారం ఎమ్మెల్సీ యాదవరెడ్డికి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రామకోటి రామరాజు చేతులమీదుగా భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టమన్నారు. భద్రాచల శ్రీరాముని కళ్యాణానికి గ్రామ గ్రామాన తిరిగి గోటి తలంబ్రాలను లక్షల మందితో ఒలిపించి మళ్ళీ తిరిగి వారికి ముత్యాల తలంబ్రాలు ఉచితంగా అందజేస్తున్న రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘమని కొనియాడారు.

ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుంటున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట,డిసెంబర్14,ప్రభాతవార్త:

రెండోవిడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట మండలంలో ఉన్న 16 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరిగింది. గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు పోలింగ్ జరగగా, అనంతరం సర్పంచ్, వార్డు సభ్యుల కౌంటింగ్ ను ప్రారంభించారు.. మండలంలో88శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణములో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తయ్యాయి.రామాయంపేట మండలంలో మొట్టమొదటి ఫలితం జమలాతండా వెలువడింది. అక్కడ సర్పంచ్ గా అధికార పార్టీ బలపరిచిన బన్సీరాల్ నాయక్ 65 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే అధికార పార్టీ బలపరిచిన కిషన్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా చవాహన్ రాని రాజు 95 ఓట్ల మెజార్టీతో గెలుపొందా. దంతపల్లి గ్రామ సర్పంచ్ గా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మస్కూరి బాలరాజు 27 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తొనిగండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా అధికార పార్టీ బలపరిచిన మల్లన్నగారి శివకుమారి విజయం సాధించారు. అలాగే రాయిలాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గట్టు సుశీల (స్వతంత్ర అభ్యర్థి)339 మెజార్టీతో గెలుపొందారు. ఝూన్సీ లింగాపూర్ లో తండ్రి కొడుకుల మధ్య గట్టి పోటీ జరిగింది. ఇక్కడ తండ్రి మానేగళ్ళ రామకృష్ణయ్య తన కొడుకు పై 99 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దామరచెరువు గ్రామంలో బీజేపీ పార్టీ బలపరిచిన టక్కరి డానియల్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధించారు. శివాయపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన డిష్ రవి మమత గ్రామ సర్పంచ్ గా గెలుపొందారు. (ఆర్) వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉమా సంజీవరెడ్డి 259 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. లక్ష్మాపూర్‌లో బిజెపి పార్టీ బలపరిచిన నవీన్‌గౌడ్, కాట్రియాలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కొత్త స్రవంతి రాజేందర్‌లు విజయం సాధించారు.

అవకాశం కల్పించండి-అభివృద్ధి చూపిస్తా

-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి విస్లావత్ పార్వతి

సిర్గాపూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త: తనకు ఓ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని మండల పరిధిలోని జముల తాండ పంచాయితీ కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి విస్తావత్ పార్వతి అన్నారు. ఆదివారం పంచాయితీ పరిధిలోని జీవుల తాండ, తోల్య తండాలలో పంచాయితీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి విస్లావత్ పార్వతి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తనకు సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ మద్దతతో తండాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తండాల్లోని ఇంటింటికి వెళ్లి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు పలకాలని వినతి చేశారు.

ఎమ్మెల్యే ఆరోపణలపై సిద్ధిపేట పోలీసుల ధ్వజం

సిద్ధిపేట రూరల్, డిసెంబరు 14, ప్రభాతవార్త :

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సిద్దిపేట పోలీసులపై చేసిన ఆరోపణలను పోలీసుశాఖ తీవ్రంగా ఖండిస్తుందని ఎసిపి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసులు అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తూ మిగతా అభ్యర్థులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యాలు పూర్తిగా అసత్యం, అవాస్తమని ఖండించారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సంఘటనలపై ఓటర్లను ప్రలోభపెట్టిన అంశాలపై అందిన ఫిర్యాదుల మేరకు పోలీసులు చట్టపరంగా కేసులు నమోదు చేశారని తెలిపారు. కేసుల నమోదులో ఎవరిపైనా ఎలాంటి పక్షపాత ధోరణిని అవలంభించలేదని పోలీసులకు అందిన సమాచారం సరైన సాక్షాధారల ఆధారంగా మాత్రమే చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యరక్షణకే కట్టుబడి ఉంటుందన్నారు. ఎన్నికలు స్వచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల కోట్ వచ్చినప్పటి నుంచి దుబ్బాక నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై 50 ఎలక్షన్ కేసులు, 14 అక్రమ మద్యం నిల్వల కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సిద్దిపేట పోలీసులపై చేసిన నిరాధారమైన ఆరోపణలు, పోలీసుశాఖ ప్రతిష్టకు దెబ్బతీసేలా ఉన్నాయని భవిష్యత్‌లో ఎమ్మెల్యే గానీ ఇతరులు గానీ పోలీసులపై అసత్య ప్రచారాలు చేస్తూ నిరాధారమైన ఆరోపణలు చేసిన పక్షంలో వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది
గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

కార్యకర్తలతో కలిసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి

గజ్వేల్ టౌన్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):

కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి కృషికి తగిన గుర్తింపు దక్కుతుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన ముండ్రాతి లక్ష్మి కొండయ్య తూంకుంట నర్సా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, గ్రామాభివృద్ధి దిశగా జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పనుల్లో నిమగ్నం కావాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం కొడకండ్ల సర్పంచ్ లక్ష్మి కొండయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, తేరాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అంజియాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు

పోలింగ్ కేంద్రాలకు నంబర్లు కేటాయిస్తున్న పంచాయితీ అధికారి సంగీత

మనూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త: ఈ నెల 17వ తారీఖున జరుగనున్న 3వ విడత పంచాయితీ ఎన్నికలను పురష్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లకు వార్డుల వారిగా అధికారులు నెంబర్లు కేటాయించారు. మండల పరిధిలోని తోర్నాల్‌లో పంచాయితీ కార్యదర్శి సంగీత

పంచాయితీ ఎన్నికలకు సహకరించాలి
-17న 3వ విడత ఎన్నికలు-15తో ప్రచారిని స్వస్థి
-హడ్నూర్ ఎస్ఐ దోమ సుజిత్

న్యాల్‌కల్, డిసెంబరు 14, ప్రభాతవార్త: ఈ నెల 17వ తారీఖున మండలంలో జరుగనున్న 3వ విడత పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు మండల ప్రజలు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందని హడ్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ సూచించారు. ఆదివారం ఎస్ఐ దోమ సుజిత్ ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో 163 భారతీయ నాగరిక సురక్షా సంహిత (144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందని, 4గురు కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండకూడదన్నారు. ఓటర్లను బెదిరించినా, భయపెట్టినా, ప్రలోభాలకు గురిచేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మూడవ విడత పంచాయితీ ఎన్నికలను పురష్కరించుకుని ఈ నెల 15వ తారీఖు సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ప్రచారం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. 5 గంటల తరువాత ప్రచారం నిర్వహిస్తే పంచాయితీ రాజ్ చట్టం-2018 ప్రకారం నేరం అవుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోని మొబైల్ ఫోన్లు, అభ్యర్థుల చిహ్నాలు, పార్టీ రంగు కండువాలు, ఇతర ప్రచార సాధనాలు తీసుకుపోవద్దన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో గుంపులు, గుంపులుగా ఉండకూడదని, వాహనాలను 2వందల మీటర్ల దూరంలో రోడ్డు పక్కల పార్క్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. 200 వందల మీటర్ల దూరంలో చిన్న టెంట్ వేసుకుని, 1 టేబుల్, 2 కుర్చీలు వేసుకుని ప్రతి అభ్యర్థి తరపున ఓటర్ స్లిప్స్‌లు పంచుకోవచ్చని, అయితే అక్కడ పార్టీల గుర్తులు, పంప్లేట్స్, ఫ్లెక్సీలు ఉండకుండా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. 50వేల రూపాయల కంటే అధికంగా డబ్బులను తమ వెంట పెట్టుకుని ప్రయాణం చేయవద్దన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే 100కు లేదా హడ్నూర్ పోలీసు ఠాణాకు సమాచారం అందచేయాలని సూచించారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక సంబరాలు, బాణసంచా, ర్యాలీలు, భారీ సమావేశాలు నిర్వహించేందుకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల ప్రశాంతంగా ముగిసేలా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత

15వ మహాపడిపూజ

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 15వ అయ్యప్ప మహాపడి పూజల దృశ్యం

రామచంద్రాపురం, డిసెంబరు 14, ప్రభాతవార్త:

భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి సొసైటీ కార్యాలయం సమీపంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి 15వ మహాపడి పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. మహాపడిపూజా కార్యక్రమాలకు పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో రోజును గడపాలని, భక్తితోనే మనిషికి ముక్తి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎల్ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, లక్ష్మణ్, యాదిరెడ్డి, అనిష్, కాలనీ వాసులు, అయ్యప్పస్వామి దీక్షాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుమ్మరి సాయిలుకు మద్దతుగా ప్రజల ప్రచారం

కల్హేర్, డిసెంబరు14, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కల్హేర్ పంచాయితీ ఎన్నికలను పురష్కరించుకుని బిఆర్ఎస్ మద్దతుతో బరిలో ఉన్న కుమ్మరి సాయిలుకు మద్దతుగా ప్రజలు త